TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 262 | సోమవారం 14-09-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

## రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి: బ్రిక్స్ నేతలతో మోదీ




- గ్లోబల్ సౌత్ నిబంధనలు రూపొందించాలి.
- భిన్నత్వమే బ్రిక్స్ బలం.
- అంటువ్యాధుల ముందస్తు హెచ్చరిక వ్యవస్థకు ఏకాభిప్రాయం.
- అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ.
- బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్‌కు మోదీ ప్రతిపాదన.
- అరుదైన ఖనిజాలతో బెదిరింపులను వ్యతిరేకించాలి.
- జిన్‌పింగ్ సమక్షంలో చైనాపై పరోక్ష వ్యాఖ్యలు.

2లో..

## ప్రధాని మోదీని కలిసిన స్కూల్ ఫ్రెండ్..

- ప్రధాని నరేంద్ర మోదీని ఆయన చిన్ననాటి స్నేహితుడు అస్గర్‌అలీ వోహ్రా ఇటీవల కలిశారు.



2లో..

## తిరుమలలో ప్రైవేటు వాహనాలపై ఎలాంటి ఆంక్షలు లేవు: తితిదే



2లో..

ప్రైవేటు వాహనాలపై ఎలాంటి ఆంక్షలు లేవు. రోజుకు 15 వేల వాహనాల పరిమితి అవాస్తవం.

## చవితినాడు చంద్రుడిని చూస్తే ఏం చేయాలి?



2లో..

## రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్



- రోశయ్య దూరదృష్టితోనే మిగులు బడ్జెట్.
- ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనానికి సీఎం శంకుస్థాపన.
- పేద ఆర్యవైశ్యుల పిల్లలకూ భవనం ఉపయోగపడాలి.
- నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని రేవంత్ హామీ.
- ఆర్యవైశ్యులు రాజకీయాల్లో తమ వాటా సాధించుకోవాలని పిలుపు.

హైదరాబాద్: మాజీ సీఎం రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ఆగర్భ శ్రీమంతులకే కాదు, పేద ఆర్యవైశ్యుల బిడ్డలకు కూడా ఈ భవనం ఉపయోగపడాలన్నారు. ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనం భవిష్యత్ తరాలకు పునాదులు వేయాలని ఆకాంక్షించారు. భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని సీఎం హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారని.. పేదరికం ఉన్నా కడుపులో దాచుకుంటారని కొనియాడారు.

### కాంగ్రెస్ పార్టీని వీడేది లేదు: కొండా మురళి

"గతంలో సీఎంలు ఎంత మంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే ఉండేవారు. సుదీర్ఘకాలం నేను రాజకీయాల్లో రాణిస్తానని ఆయన గుర్తించారు. అసెంబ్లీలో దూకుడుగా మాట్లాడుతుంటే ఆవేశం తగ్గించుకోవాలని చెప్పేవారు. ఆవేశానికి ఆలోచన తోడయితే.. భవిష్యత్ ఉంటుందని సలహా ఇచ్చారు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ, దూషించరు. హైదరాబాద్‌తోనే నా అనుబంధం ముడిపడి ఉందని రోశయ్య ఎప్పుడూ చెప్పేవారు. అందుకే ఆయన విగ్రహం హైదరాబాద్‌లో ఉండాలని నిర్ణయించాం. ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు. ఆర్థిక లావాదేవీల్లో సలహాల కోసం వారినే అడుగుతారు. ఆర్యవైశ్యులంతా కలిసికట్టుగా ఉండి రాజకీయాల్లో మీ వాటా

## జూనియర్ హాకీ ఆసియా కప్.. భారత్‌కు డబుల్ ధమాకా





2లో..

## ఆపరేషన్ అరణ్య..

### స్మగ్లర్లను పట్టుకున్న సిబ్బందికి పవన్ కల్యాణ్ అభినందన

'ఆపరేషన్ అరణ్య'లో స్మగ్లర్ల పట్టివేత.

- అటవీ సిబ్బందిని అభినందించిన పవన్ కల్యాణ్.
- దుండగుల వాహనం ఢీకొని నలుగురు సిబ్బందికి గాయాలు.
- మెరుగైన వైద్యం అందించాలని పవన్ ఆదేశం.
- చికిత్స ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని హామీ.
- అటవీ సంపద దోచుకునేవారిపై కఠిన చర్యలు.



2లో..

## మంత్రి పదవి నుంచి తొలగించినందుకు బాధగా లేదు..కానీ,: కొండా సురేఖ



వరంగల్: మంత్రి పదవి నుంచి తొలగించినందుకు బాధగా లేదని, కానీ, అకారణంగా తొలగించడం బాధ కలిగిస్తోందని ఎమ్మెల్యే కొండా సురేఖ అన్నారు. పదవులు కాదు.. ప్రజల్లో చిరస్థాయిగా ఉండటమే లక్ష్యమని చెప్పారు. బర్తరఫ్ తర్వాత వరంగల్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో తొలిసారిగా కొండా సురేఖ దంపతులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ.. ప్రస్తుతం అవకాశవాద రాజకీయాలు ఎక్కువయ్యాయని వ్యాఖ్యానించారు. పేజి 2లో ▶

## వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు: నాగబాబు



2లో..

## యువతులతో ఏకాంత వీడియోలే అతని ప్రాణం తీశాయి

కాకినాడ: కాకినాడ సాంబమూర్తి నగర్‌లో ఈనెల 2న జరిగిన గిరిధర్ హత్య కేసును త్రీటౌన్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నిందితులు పాలేపు వివేక్, ఏలూరి రామకృష్ణను అరెస్టు చేసి.. పేజి 2లో ▶



## కాంగ్రెస్ పార్టీని వీడేది లేదు: కొండా మురళి



## గవర్నర్ అశోక్ గజపతి రాజును కలిసిన బొత్స మేనల్లుడు చిన్న శ్రీను



విజయనగరం: ఇటీవల తెదేపాలో చేరిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మేనల్లుడు చిన్న శ్రీను.. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. గోవా లోక్‌భవన్‌కు వెళ్లి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెదేపాలో పెద్దల ఆశీస్సులు తీసుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా చిన్న శ్రీను అన్నారు. విజయనగరం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. చిన్న శ్రీను, ఆయన కుమార్తెకు అశోక్ గజపతిరాజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏపీ టెట్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఊ్రా ౨జు 2026) ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఇన్ సర్వీస్ టీచర్లలో 51 శాతం మంది, రెగ్యులర్ అభ్యర్థుల్లో 47 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. టెట్‌లో విజయం సాధించిన అభ్యర్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. అర్హత సాధించలేకపోయిన వారు నిరుత్సాహపడొద్దని కోరారు. ఈ ఫలితాలను https://tet2dsc.apcfss.in/లో చూసుకోవచ్చు. వాట్సాప్ ద్వారా 9552300009 నెంబర్‌లోనూ ఫలితాలు తెలుసుకోవచ్చు.



# సంపాదకీయం

## తెలుగునాట రాజకీయాలకు ఏదో శాపం!

భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న శత్రుత్వాన్ని మించి రేవంత్ రెడ్డి- కేసీఆర్ మధ్య శత్రుత్వం నెలకొంది. 'ప్రజలు అవకాశం ఇచ్చినంత కాలం అధికారంలో ఉన్నాం. ఇప్పుడు ఇతరులకు అవకాశం ఇచ్చారు. మళ్లీ మనకు ప్రజలు అవకాశం ఇచ్చే వరకు వేచి చూద్దాం' అనే ధోరణి కేసీఆర్ కుటుంబంలో కనిపించడం లేదు. 'ప్రజలు ఇంత కాలానికి అవకాశం ఇచ్చారు. అధికారంలో ఉన్నంత కాలం హుందాగా ఉందాం' అన్న వైఖరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో కనిపించడం లేదు.తెలంగాణ శాసనసభ సమావేశాల ప్రారంభం రోజు పోలీసులతో జరిగిన ఘర్షణ సందర్భంగా అసంకల్పితంగా చోటు చేసుకున్న పరిణామాలతో అధికార, ప్రతిపక్షాలు పరస్పరం కేసులు పెట్టుకొనే పరిస్థితి ఏమిటి? హరీశ్ రావు, కేటీఆర్‌లపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయడం ఏమిటి? అధికార పక్షానికి సహనం ఎక్కువ ఉండాలి. ఎన్నికల కురుక్షేత్రంలో ఓడిన వారికి ఉక్రోషం ఉండటం సహజం. అందుకే గెలిచిన వాళ్లు సహనం అలవర్చుకోవాలి.సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలకు కేసీఆర్... ఆయనను ఉద్దేశించి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేసి ఉంటే ఎంతో హుందాగా ఉండేది. హుందాగా రాజకీయాలు చేయలేని స్థితికి ఎందుకు చేరుకున్నామని నేతలు ఆత్మపరిశీలన చేసుకోలేరా?అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలకు చెందిన వారిని పరుష పదజాలంతో దూషించిన కేసీఆర్, ప్రతిపక్షంలోకి చేరిన తర్వాత మాత్రం హుందాగానే వ్యవహరిస్తున్నారు. అయితే, ఆయనకు బదులుగా కేటీఆర్ రెచ్చిపోతున్నారు. ముఖ్యమంత్రి అన్న గౌరవం కూడా లేకుండా రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విరుచుకుపడుతున్నారు. సమాజం ఆమోదించలేని భాషను వాడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయినా హుందాగా వ్యవహరిస్తున్నారా? అంటే అదీ లేదు!ఒకప్పుడు ఉద్దండులైన నాయకులు శాసనసభలో చర్చల సందర్భంగా తమ వాక్ చాతుర్యంతో సభలో నవ్వులు పూయించేవారు. ప్రతిపక్షాల నుంచి వచ్చే చమత్కార బాణాలను అధికార పక్షం వారు కూడా ఆస్వాదించేవారు. ముఖ్యమంత్రి సైతం ముసిముసి నవ్వులు నవ్వుకొనే వారు. సభలో వాడిగా వేడిగా చర్చలు జరిగేవి. ఆ తర్వాత సభ వెలుపల అధికార, ప్రతిపక్ష సభ్యులు కలివిడిగా కాఫీలు తాగేవారు.ఎన్నికల్లో డబ్బు ఖర్చు చేయగల స్తోమత ఉన్న వారికే టికెట్లు ఇస్తున్నందున శాసనసభ్యులను ప్రశ్నించే నైతికతను ముఖ్యమంత్రులు సైతం కోల్పోతున్నారు. తప్పు చేశారని తెలిసి కూడా వారి వెనుక ఉన్న కులాన్ని, డబ్బును చూసి జంకాల్సిన పరిస్థితి. ఇదొక విష వలయంలా మారిపోయింది. తప్పు చేసి అడ్డంగా దొరికిపోయిన వారు కూడా నిస్సిగ్గుగా కులం కార్డు అడ్డుపెట్టుకొనే ప్రయత్నం చేస్తున్నారు.ప్రజా సేవకు మాత్రమే రాజకీయాలలోకి వస్తున్నామని చెప్పుకొనే వారు చంపుతాం లేదా చస్తాం అని సవాళ్లు విసురుకోవడం ఏమిటి? నిన్నటి వరకు ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే పరిమితమైన ఈ సంస్కృతి ఇప్పుడు తెలంగాణకు కూడా విస్తరించడం ఏమిటి? రాజకీయాలలో చోటు చేసుకుంటున్న పరిణామాలు రాజకీయాల పట్ల సామాన్య ప్రజల్లో జుగుప్సను కలిగిస్తున్నాయి.రాజకీయ విభేదాలు మాత్రమే ఉండాల్సిన చోట పగలు సెగలు కక్కుతున్నాయి. సిద్ధాంత వైరుధ్యాలతో చమత్కార బాణాలు రువ్వుకోవలసిన చోట అలవోకగా బూతులు ప్రవహిస్తున్నాయి. విధానాలపైన మాత్రమే విభేదించాల్సిన వాళ్లు ముష్టిఘాతాలకు సైతం వెనుకాడటం లేదు. నిర్దిష్టమైన వేదికలపైన మాత్రమే అభిప్రాయాలతో విభేదించాల్సినవాళ్లు... చొక్కా చేతులు మడిచి కొట్టుకొనే వరకూ వెళుతున్నారు. రాజకీయ ప్రత్యర్థులు అంతవరకే పరిమితం కాకుండా ఆగర్భ శత్రువులుగా మారిపోతున్నారు. పండుగలు, శుభకార్యాలలో కలసినప్పుడు ఆలింగనాలు చేసుకోవలసినవాళ్లు ఎదుటి వారి చావులను కోరుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో చోటుచేసుకుంటున్న పరిణామాలు రాజకీయాల పట్ల సామాన్య ప్రజల్లో జుగుప్సను కలిగిస్తున్నాయి. విడిపోయిన తర్వాత ఉభయ తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీపడవలసిందిపోయి రాజకీయ వైషమ్యాలలో కూరుకుపోతున్నాయి. ప్రజాసేవకు మాత్రమే రాజకీయాలలోకి వస్తున్నామని చెప్పుకొనేవారు చంపుతాం లేదా చస్తాం అని సవాళ్లు విసురుకోవడం ఏమిటి? నిన్నటి వరకు ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే పరిమితమైన ఈ

## మంత్రి పదవి నుంచి తొలగించినందుకు బాధగా లేదు..కానీ,: కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి

"ఎంపీపీ నుంచి మంత్రి స్థాయి వరకు వచ్చాను. కొందరు ఉదయం ఒకపార్టీలో ఉండి.. మధ్యాహ్నం మరో పార్టీలోకి వెళ్తున్నారు. మేం నమ్మిన రాజశేఖర్‌రెడ్డి కోసం గతంలో మంత్రి పదవికి రాజీనామా చేశా. కొందరు వార్డు మెంబర్‌గా కూడా రాజీనామా చేయరు. గతంలో కొందరు గుంటనక్కలు మాకు టికెట్ రాకుండా చేశారు. కాంగ్రెస్‌లో టికెట్ రాకపోతే.. కేసీఆర్ పిలిచి వరంగల్ ఈస్ట్ టికెట్ ఇచ్చారు. కేసీఆర్ టికెట్ ఇచ్చినందుకు నాడు మంత్రిగా ఉన్న వ్యక్తిని ఓడించాం. వరంగల్ ఈస్ట్‌లో మేం గెలిచినందునే ప్రజలు ప్రశాంత జీవితం గడిపారు. కొండా మురళి ఉన్నారనే ధైర్యంతో ఉండేవారు.

కాంగ్రెస్ పార్టీని వీడేది లేదు: కొండా మురళి

బర్తరఫ్ తర్వాత అల్లర్లు చేయాలా అని కొందరు మాకు ఫోన్ చేశారు. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని వారికి చెప్పాను. నా నిర్ణయానికి కట్టుబడి ఉన్నందుకు కార్యకర్తలకు ధన్యవాదాలు. పదవులు ఇవాళ ఉంటాయి.. రేపు పోతాయి. పదవులు కాదు ప్రజల్లో చిరస్థాయిగా ఉండటమే మా లక్ష్యం. రేవంత్‌రెడ్డి రైతుల కోసం పాదయాత్ర చేశారు. రేవంతన్నా.. నీలాంటి మాస్ లీడర్ కాంగ్రెస్‌కు అవసరమని చెప్పిన మొదటి వ్యక్తిని నేను. అదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. నాకు మంత్రి పదవి వచ్చింది. పదవి అనేది అలంకారమే.. పదవి లేకున్నా పనులు చేయొచ్చు. మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోం. ప్రజల్లోనే ఉంటాం. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని సీట్లూ గెలుస్తాం" అని సురేఖ అన్నారు.

## కాంగ్రెస్ పార్టీని వీడేది లేదు: కొండా మురళి

మొదటిపేజీ తరువాయి

వరంగల్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని కొండా మురళి అన్నారు. కొండా సురేఖ ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసిన తర్వాత తొలిసారిగా వరంగల్‌లో పార్టీ కార్యకర్తలతో కొండా దంపతులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా మురళి మాట్లాడుతూ... కొండా సురేఖను గెలిపించడంలో రాహుల్‌గాంధీ పాత్ర ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని స్పష్టం చేశారు. "పదవులు ఇవాళ వస్తాయి.. రేపు పోతాయి. కానీ, మాట కోసం నిలబడతాం. కృతజ్ఞత అనేది మా రక్తం, మా కుటుంబంలో ఉంది. కొండా సురేఖను సారీ అని ఒక్క మాట చెప్పమన్నారు. పదవి ఉంటే ఉండనీ .. పోతే పోనీ అని నా భార్య సారీ చెప్పలేదు. ఎన్ని రోజులు బతికామన్నది కాదు.. ఎలా బతికామన్నది ముఖ్యం" అని కొండా మురళి అన్నారు.

## యువతులతో ఏకాంత వీడియోలే అతని ప్రాణం తీశాయి

మొదటిపేజీ తరువాయి

వారి నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, కత్తి, పెన్‌డ్రైవ్ స్వాధీనం చేసుకున్నట్లు కాకినాడ ఏఎస్పీ మహంతి కిశోర్ కుమార్ తెలిపారు. గిరిధర్ వద్ద.. కొందరు యువతులతో ఏకాంతంగా ఉన్న వీడియోలు ఉన్నాయి. మద్యం మత్తులో ఆ వీడియోలను ఆయన తన స్నేహితులకు చూపించాడు. వీడియోలను యువతులు, వారి తల్లిదండ్రులకు చూపించి బ్లాక్‌మెయిల్ చేయాలనే ఉద్దేశంతో.. వాటిని తమకు ఇవ్వాలని గిరిధర్‌ను స్నేహితులు కోరారు. ఈ విషయంలో వారు ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో వివేక్, రామకృష్ణ ఇద్దరూ కలిసి కత్తితో దాడి చేసి గిరిధర్‌ను దారుణంగా హత్య చేసినట్లు ఏఎస్పీ వివరించారు.

## చవితినాడు చంద్రుడిని చూస్తే ఏం చేయాలి?

మొదటిపేజీ తరువాయి

మట్టి వినాయకుడినే తేవాలి, చంద్రుడిని చూడకూడదు, తర్వాత స్వామిని నిమజ్జనం చేయడం... ఇలా చవితి పూజలో ఎన్నో క్రతువులు ఉంటాయి.వాటన్నింటి వెనకా ఉన్న పరమార్థంతోపాటు అసలు పురాణాలు ఏం చెబుతున్నాయనేది చూద్దాం.

వినాయక వ్రత కథను చదివినా, చవితినాడు చంద్రుడిని చూడకూడదని అంటారు. ఒకవేళ పొరపాటున చూస్తే... ఏదైనా అపవాదు వస్తుందా?

చవితినాడు చంద్రుడిని చూడకూడదు అనడంలో ఒక వైజ్ఞానిక అంశం దాగుంది. భాద్రపద మాసంలో పగటితో పోలిస్తే రాత్రికాలం ఎక్కువ సమయం ఉంటుంది. ఈ సంధి కాలంలో ఉత్తర - దక్షిణ ధృవాల నుంచి వెలువడే తరంగాలు శారీరక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అందుకే ఈ కాలంలో భాద్రపదం మొదలు దక్షిణాయనం పూర్తయ్యేవరకూ అవసరం అయితేనే రాత్రివేళ ఇల్లు వదిలి బయటకు రావాలని చెబుతారు. పూర్వీకులు ఈ నియమాన్ని భాద్రపద చవితినాడే ఆరంభం చేయడంతో దాన్ని వినాయక వ్రత కథకూ ఆపాదించారు. కథ చదువుకుని, పొరపాటున చంద్రుడిని చూసినా భయపడాల్సిన అవసరంలేదు, దానివల్ల ఎలాంటి అపవాదూ రాదు. ఇందుకు ప్రత్యామ్నాయంగా శమంతకోపాఖ్యానం కథలో ఉండే 'సింహ ప్రసేన మవధీ సింహో జాంబవతా హతః! సుకుమారక మారోదీ తవ హ్యేష శ్యమంతకః!!' అనే శ్లోకాన్ని చదువుకోవాలి. తర్వాత శిరస్సుపైన ఎవరికి వారే అక్షింతలను వేసుకోవాలి. ఈ రోజున భగవంతుడిపైన స్థిరంగా మనస్సును లగ్నం చేసేందుకు ఇంట్లో ఉండాలనే నియమం వచ్చింది కానీ, పొరపాటున చంద్రుడిని చూసినా ఏమీ కాదు.

చవితి పూజలో పాలవెల్లిని అందరూ కట్టాలా?

వినాయక వ్రతంలో పాలవెల్లి తప్పనిసరి. పాలవెల్లి 27 నక్షత్ర మండలానికి ప్రతీక. భాద్రపద శుద్ధ చవితినాడు ఆకాశంలోని నక్షత్ర మండలంలో వినాయకమండలం, మూషిక మండలం వెలుగుతూ కనిపిస్తాయి. వాటికి నిదర్శనంగానే పాలవెల్లిని ఏర్పాటు చేయాలని చెబుతారు. వీలైనంతవరకూ వెదురుబద్దలతో తయారుచేసిన పాలవెల్లిని ఎంచుకోవడం శ్రేష్ఠం.

గణేశుని పూజలో గొడుగును కూడా చూస్తుంటాం. గొడుగుకు ఉన్న ప్రాధాన్యం ఏమిటి?

నిజానికి పురాణాల్లో గొడుగు ప్రస్తావన లేదు. ఈ మధ్య వచ్చిన జానపద కథల్లోనే గొడుగు గురించి కనిపిస్తుంది. ఓసారి వినాయకుడు నడిచివెళ్తుంటే... ప్రియదర్శి అనే భక్తురాలు స్వామి శిరస్సుపైన సూర్యరశ్మి పడటాన్ని చూసిందట. దానికి బాధపడిన ఆమె, గణపతికి నీడను కల్పించాలనే ఉద్దేశంతో ఛత్రంగా మారి సేవ చేసిందట. ఆమె భక్తికి వట్నచ్చిన వినాయకుడు ఎప్పటికీ తన శిరస్సుపైన గొడుగురూపంలో ఉండిపొమ్మంటూ అనుగ్రహించడంతో గొడుగుగా మారిందట. అలాగే, స్వామిని అష్టద్రవ్యాలతో పూజించాలి. అవే... మోదకం, అటుకులు, పేలాలు, సత్తుపిండి, చెరకుగడ, ఎండుకొబ్బరి, నువ్వులు, పండ్లు.

కొందరు ఆ సంవత్సరం పూజించిన తాజా విగ్రహాన్ని ఇంట్లో ఉంచి, ఆ ముందు ఏడాది అర్చించిన విగ్రహాన్ని నిమజ్జనం చేస్తుంటారు. అలా చేయొచ్చా?

ఈ పద్ధతి ఉత్తర భారత దేశం - ముఖ్యంగా ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి చోట్ల ఎక్కువగా కనిపిస్తుంది. సిద్ధి-బుద్ధితోపాటు క్షేమాన్నీ-లాభాన్నీ ప్రసాదించే గణపతిని అలా ఉంచుకుంటే ఇల్లు కళకళలాడుతూ ఉంటుందని భావించి భద్రపరుస్తుంటారు. కానీ, అది సరైంది కాదు. మనం మూడు గణపతులను పూజిస్తాం. అంటే... ఆ రోజున తెచ్చుకునే వరసిద్ధి వినాయకుడి ప్రతిమతోపాటు పసుపుతో చేసిన మహా గణపతినీ, మనసులో ఆత్మరూపంలోని గణపతినీ అర్చిస్తాం. ఆత్మగణపతి మనలోనే ఉంటాడు కాబట్టి... ఆ స్వామిని నిరంతరం ధ్యానిస్తూ, పూజాదికాలు నిర్వహించిన వరసిద్ధి వినాయకుడిని నిమజ్జనం చేయాలి.

చవితినాడు మట్టి గణపతినే పూజించాలా?

నిజానికి మట్టి గణపతి ప్రస్తావన పురాణాల్లో కనిపించదు. శివ, స్కంద... ఇలా ఏ పురాణాలను తీసుకున్నా పసుపుతో చేసిన గణపతికి శిరస్సు తొలగించిన అనంతరం ఏనుగు శిరస్సును అతికించిన వృత్తాంతమే ఉంటుంది. కొన్ని పురాణాలు... శని దృష్టి సోకిన కారణంగా గణపతి శిరస్సు తొలగిపోయిందనీ, శ్రీమహావిష్ణువు ఏనుగు శిరస్సును ఖండించి తీసుకొచ్చి అతికించాడనీ పేర్కొంటున్నాయి. కాలంమారేకొద్దీ భారీ పరిమాణంలో వినాయకుడిని పూజించే పద్ధతి వచ్చింది. నిజానికి చవితినాడు గణపతిని పూజించి, పంచమినాడు ఉద్వాసన చెప్పాలి. అయితే పర్యావరణానికి ప్రాధాన్యం ఇస్తూ, మట్టితో శివుడి పార్థివలింగాన్ని తయారు చేసినట్లుగా, పసుపుతో గౌరీదేవి రూపాన్ని తీర్చిదిద్దినట్లుగా, గణపతిని కూడా- చెరువులో ఉన్న మట్టిని తెచ్చి సిద్ధంచేసి, పూజించి ఆ తర్వాత నిమజ్జనం చేసే సంప్రదాయం వాడుకలోకి వచ్చింది. దేహం శాశ్వతం కాదనే వాస్తవాన్ని గ్రహించి, ఆకారంపైన దృష్టి నిలప కుండా కేవలం జ్ఞానాన్ని స్వీకరించేందుకు ప్రయత్నించాలని చెప్పడమూ ఈ మట్టి ప్రతిమను పూజించడంలోని పరమార్థం.

## జూనియర్ హాకీ ఆసియా కప్.. భారత్‌కు డబుల్ ధమాకా

మొదటిపేజీ తరువాయి

మోఖీ (చైనా): ఆసియా కప్ జూనియర్ హాకీ టోర్నమెంట్ లో భారత మహిళల జట్టు, పురుషుల జట్టు స్వర్ణాలు సాధించాయి. చైనాతో జరిగిన ఫైనల్‌లో భారత మహిళా జట్టు 1-0 తేడాతో గెలుపొందింది. మ్యాచ్‌లో నమోదైన ఏకైక గోల్‌ను భారత క్రీడాకారిణి సానిక చంద్రకాంత్ మనే 17వ నిమిషంలో సాధించింది. భారత మహిళల జట్టు ఈ కప్‌ను గెలుచుకోవడం ఇది వరుసగా మూడోసారి కావడం విశేషం. 2023 ఎడిషన్‌లో దక్షిణ కొరియాను ఓడించి తొలి టైటిల్ సాధించిన భారత్.. 2024 ఎడిషన్‌లో చైనాను మట్టికరిపించి రెండోసారి విజేతగా నిలిచింది. తాజాగా ఆసియా కప్ ఛాంపియన్‌గా అవతరించిన భారత జట్టు జూనియర్ ప్రపంచ కప్‌లో స్థానాన్ని ఖరారు చేసుకుంది. హ్యాట్రిక్ కొట్టిన భారత అమ్మాయిల బృందానికి హాకీ ఇండియా నగదు ప్రోత్సాహం ప్రకటించింది. జట్టులోని ప్రతి క్రీడాకారిణికి రూ.3 లక్షలు, సహాయక సిబ్బందిలో ప్రతి ఒక్కరికీ రూ.1.5 లక్షల నగదు బహుమతి ఇస్తామని తెలిపింది.

### అబ్బాయిలు కూడా

ఈ టోర్నమెంట్‌లో పురుషుల విభాగంలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో భారత్ 4-1 తేడాతో కొరియాను ఓడించింది. భారత్ తరఫున అజిత్ యాదవ్ (9వ నిమిషం), అన్మోల్ (13వ), ప్రభ్‌దీప్‌సింగ్ (21వ), అషు మౌర్య (50వ) గోల్స్ చేశారు. కొరియా ఓటమి ఖాయమైన తర్వాత 54వ నిమిషంలో ఆ జట్టు ప్లేయర్ లీ మిన్-హ్యోక్ గోల్ చేశాడు. ఈ టోర్నీలో భారత్‌కు ఇది వరుసగా నాలుగో టైటిల్ కావడం విశేషం. గత మూడు ఎడిషన్లలో (2015, 2023, 2024) పాకిస్థాన్ ప్రత్యర్థి కాగా.. మూడుసార్లు చిరకాల ప్రత్యర్థిని భారత్ చిత్తుగా ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. అబ్బాయిల బృందానికి కూడా హాకీ ఇండియా జట్టులోని ప్రతి క్రీడాకారిణికి రూ.3 లక్షలు, సహాయక సిబ్బందిలో ప్రతి ఒక్కరికీ రూ.1.5 లక్షల నగదు బహుమతి ప్రకటించింది.

## ఆపరేషన్ అరణ్య.. స్మగ్లర్లను పట్టుకున్న సిబ్బందికి పవన్ కల్యాణ్ అభినందన

మొదటిపేజీ తరువాయి

అన్నమయ్య: ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకొని, స్మగ్లర్లను పట్టుకున్న అటవీశాఖ సిబ్బందిని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. స్మగ్లర్లను పట్టుకునే క్రమంలో వారు గాయపడటం బాధాకరమన్నారు. అన్నమయ్య జిల్లా రొంపిచర్ల మండలం బొమ్మాయిపల్లి గ్రామ సమీపంలో ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చేపట్టిన 'ఆపరేషన్ అరణ్య'లో భాగంగా విధులు నిర్వహిస్తున్న అటవీ సిబ్బంది వాహనాన్ని శనివారం రాత్రి దుండగులు ఢీ కొట్టారు.ఈ ఘటనలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కె.ప్రకాశ్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పి.రెడ్డి ప్రసాద్, కె.ప్రతాప్, డ్రైవర్ చరణ్ గాయపడినట్లు తెలుసుకున్న పవన్.. వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. గాయపడిన సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, చికిత్సకు అయ్యే మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని భరోసా ఇచ్చారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, సిబ్బంది పూర్తి స్థాయిలో కోలుకునే వరకు అటవీ ముఖ్య సంరక్షణాధికారి పర్యవేక్షించాలని ఆదేశించారు. అటవీ సంపదను దోచుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

## రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి: బ్రిక్స్ నేతలతో మోదీ

మొదటిపేజీ తరువాయి

గ్లోబల్ సౌత్ దేశాలు ప్రపంచ సంక్షోభాల విషయంలో ముందు వరుసలో ఉన్నప్పటికీ.. నిర్ణయాలు తీసుకునే విషయంలో మాత్రం వెనుక వరుసలో ఉండిపోతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇకపై గ్లోబల్ సౌత్ నిబంధనలు పాటించేవిగానే ఉండకూడదని.. నియమాలు రూపొందించేవిగా ఎదగాలని ఆకాక్షించారు. భిన్నత్వమే బ్రిక్స్ దేశాల బలమని అన్నారు. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న బ్రిక్స్ వార్షిక సదస్సు లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

'ప్రపంచవ్యాప్తంగా నిరంతరం ఘర్షణలు పెరుగుతున్నాయి. ఆ ప్రభావం సామాన్యుల జీవితాలపై ప్రభావం పడుతోంది. సవాళ్లను సకాలంలో గుర్తించి, చర్యలు తీసుకోవడం ముఖ్యం. అంటువ్యాధుల ముందస్తు హెచ్చరిక వ్యవస్థపై బ్రిక్స్ దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. పరస్పర సహకారంతో ప్రపంచ దేశాలు మరింత అభివృద్ధి సాధించాలి. అయితే.. మన దేశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సమయంలో పర్యావరణానికి ఇబ్బంది కలిగించొద్దు. ఆ రెండింటిని పరస్పర విరుద్ధమైన లక్ష్యాలుగా చూడకూడదు. భారతీయ నాగరికత ఎప్పటినుంచో ప్రకృతిని తల్లిగా భావిస్తూ.. మానవాభివృద్ధికి, పర్యావరణానికి మధ్య సమతుల్యతను పాటిస్తోంది. ఇది భవిష్యత్తు తరాల పట్ల మన బాధ్యతను తెలియజేస్తోంది' అని మోదీ పేర్కొన్నారు.

### బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్..

అన్ని దేశాలు కలిసి, బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ (దీ=×జూ ళీబఅం)ను ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ ప్రతిపాదించారు. ప్రత్యేక స్టార్టప్ నిధులు ఉండడం వల్ల బ్రిక్స్ దేశాలలోని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తల మధ్య మరింత సహకారం పెరిగే అవకాశం ఉందన్నారు.

### జిన్‌పింగ్ సమక్షంలోనే.. అరుదైన ఖనిజాల అంశం..!

సాంకేతికతను, సంక్లిష్ట ఖనిజాలను చూపి బెదిరింపులకు పాల్పడటాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి చర్యలు సమష్టి వృద్ధికి అడ్డంకులు సృష్టిస్తాయని పరోక్షంగా చైనాను ఉద్దేశిస్తూ పేర్కొన్నారు. అరుదైన ఖనిజాలపై చైనా ఆధిపత్యం చెలాయిస్తున్న నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆ సమయంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అక్కడే ఉండడం గమనార్హం. కాగా ప్రపంచంలోని అరుదైన ఖనిజాలలో సుమారు 90శాతం చైనానే ప్రాసెస్ చేస్తుంది. ఈ ఖనిజాలు సోలార్ ప్యానెళ్ల నుంచి స్మార్ట్‌ఫోన్‌ల వరకు అన్నింటిలోనూ ఉపయోగిస్తారు. గతేడాది అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో.. ఈ అరుదైన ఖనిజాల ఎగుమతిపై నిబంధనలను చైనా కఠినతరం చేసింది. తర్వాత ఆ ఆంక్షలలో కొన్నింటిని సడలించింది.

## ప్రధాని మోదీని కలిసిన స్కూల్ ఫ్రెండ్..

మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీని ఆయన చిన్ననాటి స్నేహితుడు అస్గర్‌అలీ వోహ్రా ఇటీవల కలిశారు. భాజపా ఎమ్మెల్యే నరేంద్ర మెహతాకు సంబంధించిన బిల్డర్లు నకిలీ పత్రాలను ఉపయోగించి తన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని ఆయన మోదీతో చెప్పుకొని వాపోయారు. ఎన్నో దశాబ్దాలుగా తన భూమి కోసం పోరాటం చేస్తున్నా.. న్యాయం జరగకపోవడంతో ప్రధానిని ఆశ్రయించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వోహ్రా గుజరాత్‌లోని వద్నగర్‌లోని బీఎన్ హైస్కూల్ లో చదువుకునే సమయంలోనే మోదీ కూడా అదే పాఠశాలలో విద్యను అభ్యసించారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గుజరాత్‌లోని భయందర్ ఈస్ట్‌లోని నవ్‌ఘర్ రోడ్డులో ఉన్న సుమారు 2,810 చదరపు మీటర్ల భూమిని 1989లో వోహ్రా కొనుగోలు చేశారు. 2011లో కొందరు బిల్డర్లు నకిలీ పత్రాలు తయారు చేసి, తన భూమిని రెండు భాగాలుగా విభజించారు. అందులో ఒక భాగాన్ని బిల్డర్స్ తమ పేరు మీద బదిలీ చేయించుకోగా.. మరో భాగాన్ని సెవెన్ ఎలెవెన్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ పేరుకు చెందినదిగా నకిలీ పత్రాలు సృష్టించారు. ఆ సంస్థకు భాజపా ఎమ్మెల్యే నరేంద్ర మెహతాతో సంబంధం ఉంది.

రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి: బ్రిక్స్ నేతలతో మోదీ

దీంతో ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ శాఖ అధికారులు సైతం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. 2015లో ఎఫ్ఐఆర్ దాఖలు చేసినా దాదాపు 11ఏళ్ల తర్వాత తాజాగా (2026) లో ఈ కేసులో కోర్టుకు నివేదిక సమర్పించిందని అన్నారు. తీరా చూస్తే.. 2025లో నిందితులు తనపై ఎదురు కేసు పెట్టినట్లు తెలిసిందని వాపోయారు. దీంతో మరోదారి లేక తన చిన్ననాటి స్నేహితుడైన మోదీతో తన బాధను తెలియజేయడానికి ప్రధాని నివాసానికి వచ్చినట్లు తెలిపారు. రాజకీయ నేతల బెదిరింపుల వల్లే అధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకోవట్లేదని.. దీనిపై సీబీఐతో విచారణ జరిపించి, తనకు న్యాయం చేయాలని వోహ్రా మోదీని కోరారు. మోదీ ఆయనకు న్యాయం జరుగుతుందని ధైర్యం చెప్పారు. ఈ నేపథ్యంలో వోహ్రాకు సంబంధించిన భూవివాదంపై ఈనెల 16న కోర్టులో విచారణ జరగనుందని అధికారులు వెల్లడించారు.

## తిరుమలలో ప్రైవేటు వాహనాలపై ఎలాంటి ఆంక్షలు లేవు: తితిదే

మొదటిపేజీ తరువాయి

తిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలకు వచ్చే ప్రైవేటు వాహనాలపై ఆంక్షలు విధిస్తున్నట్లు, రోజూ 15 వేల వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని, తర్వాత వచ్చే వాహనాలను చెక్ పాయింట్ల వద్ద నిలిపివేస్తారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం తితిదే దృష్టికి వచ్చింది. ఇది పూర్తిగా అవాస్తవం అని, తిరుమలకు వచ్చే ప్రైవేటు వాహనాల సంఖ్యపై ఈ తరహా నిర్ణయాన్ని తీసుకోలేదని తితిదే వెల్లడించింది. సోషల్ మీడియాలో ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దని తితిదే విజ్ఞప్తి చేసింది. ఆలయానికి సంబంధించిన ముఖ్యమైన నిర్ణయాలు, సమాచారాన్నిఅధికారిక ప్రకటనల ద్వారా మాత్రమే తెలియజేస్తుందని తితిదే పేర్కొంది. వాస్తవాలను నిర్ధరించుకోకుండా ఇలాంటి అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేయడం భక్తులను అయోమయానికి గురిచేయడం సరికాదని తెలిపింది. తితిదే పేరిట తప్పుడు వార్తలు, అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు: నాగబాబు

మొదటిపేజీ తరువాయి



సీతానగరం: పర్యావరణానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఏపీ-గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ నాగబాబు తెలిపారు. అడవులను రక్షించడంతోపాటు వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. 2047 నాటికి రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకువెళ్తమన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలంలోని ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని ఆయన ఆదివారం సందర్శించారు. అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అక్కడ ఉన్న కుంకీ ఏనుగులకు ఆహారం అందించి, వాటి పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు: అశ్వారావుపేట పోలీస్

- డీజే యజమానులతో అశ్వారావుపేట పోలీసుల అవగాహన సదస్సు
- నిబంధనలు ఉల్లంఘించేవారిని బైండోవర్ చేస్తున్న పోలీసులు

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్

వినాయక చవితి, గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా అశ్వారావుపేట పోలీసులు ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టారు. ఉత్సవాల సమయంలో డీజేలు, భారీ శబ్దాలతో కూడిన సౌండ్ సిస్టమ్స్ వినియోగం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కట్టడి చేసేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా అశ్వారావుపేట మండల పరిధిలోని డీజే యజమానులు, నిర్వాహకులతో పోలీసు అధికారులు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.అశ్వారావుపేట సీఐ పి. నాగరాజు రెడ్డి, ఎస్ఐ టి. యయాతి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా పాటించాల్సిన నిబంధనలను డీజే నిర్వాహకులకు వివరించారు. ముఖ్యంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, పోలీసుల నిబంధనలను ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేసి నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

గణేష్ ఉత్సవాల సందర్భంగా కొంతమంది నిర్వాహకులు ఉత్సవాల పేరుతో భారీ శబ్దాలతో డీజేలు ఏర్పాటు చేయడం, రాత్రివేళల్లోనూ శబ్ద కాలుష్యానికి కారణమవడం వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు. ఇలాంటి చర్యల వల్ల సాధారణ ప్రజలకు, వృద్ధులకు, చిన్నారులకు, అనారోగ్యంతో ఉన్న వారికి తీవ్ర ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు.ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే విధంగా ఎవరైనా డీజేలను నిర్వహించినా, పోలీసుల ఆదేశాలను ధిక్కరించినా, ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ పి. నాగరాజు రెడ్డి హెచ్చరించారు.డీజే యజమానులకు స్పష్టమైన సూచనలు డీజే యజమానులు, నిర్వాహకులు పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ టి. యయాతి రాజు సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.డీజేలకు అనుమతి లేదని ముందుగానే స్పష్టంగా తెలియజేస్తున్నామని, అనంతరం నిబంధనలు ఉల్లంఘించి డీజేలు నిర్వహించి పోలీసు చర్యలకు గురైతే అందుకు నిర్వాహకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు కూడా ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తమ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.

## బైండోవర్ చేస్తున్న పోలీసులు

గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా డీజే యజమానులు, నిర్వాహకులను బైండోవర్ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించకుండా ఉండేందుకు ముందుగానే వారికి చట్టపరమైన పరిణామాలను వివరించారు.ఉత్సవాల సమయంలో పోలీసుల అనుమతులు, సూచనలను పట్టించుకోకుండా వ్యవహరించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు చట్టరీత్యా తగిన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి



గణేష్ ఉత్సవాలు ప్రజలందరూ ఆనందంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సీఐ పి. నాగరాజు రెడ్డి కోరారు. ఉత్సవాల పేరుతో ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలకు పాల్పడకుండా నిర్వాహకులు బాధ్యత వహించాలని సూచించారు.గణేష్ మండపాల వద్ద భద్రతా చర్యలు, ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పాటించాల్సిన నియమాలను కూడా నిర్వాహకులు దృష్టిలో ఉంచుకోవాలని పోలీసులు సూచించారు.పోలీసుల హెచ్చరికతో అప్రమత్తమైన నిర్వాహకులు డీజేలకు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేయడంతో మండలంలోని డీజే యజమానులు, నిర్వాహకులు అప్రమత్తమయ్యారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖకు సహకరిస్తామని వారు తెలిపారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసుల సూచనలను పాటిస్తామని పేర్కొన్నారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నారని అధికారులు తెలిపారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసే వరకు పోలీసుల నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు.డీజేలు నిర్వహించేందుకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సిందేనని అశ్వారావుపేట పోలీసులు ఇచ్చిన స్పష్టమైన హెచ్చరికతో గణేష్ ఉత్సవాల నిర్వాహకుల్లో అప్రమత్తత నెలకొంది.

4

# తెలంగాణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన:ఎంపీ రవిచంద్ర

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్



వినాయక చవితి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.ఏ శు భకార్యం మొదలుపెట్టినా ముందుగా గణపతిని పూజించడం మన సంప్రదాయం అని,తలపెట్టిన కార్యం నిర్విఘ్నంగా, విజయవంతంగా సాగాలంటే విఘ్న నాయకుడైన శ్రీగణేశుని అనుగ్రహం కావలసిందేనన్నారు.అందుకే దైవారాధనలో,పూజా కార్యక్రమాలలో,సర్వ శుభకార్యాల ప్రారంభంలో తొలి పూజలందుకునే దైవం వినాయకుడేనని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు.”గణపతిని వేదాలు కొలిచాయి.ఉపనిషత్తులుకీర్తించాయి.పురాణాలు ప్రస్తుతించాయి.బ్రహ్మజ్ఞానాన్ని, విష్ణు తత్వాన్ని,శివశక్తినీ తనలో ఇముడ్చుకున్న త్రిమూర్తి అంశంగా పూజిస్తారు”అని చెప్పారు.”జైజై గణేశా..జయమునివ్వు గణేశా!అంటూ దేశమంతటా,ప్రపంచం నలుమూలల ఉన్న హైంధవులు భక్తిప్రపత్తులతో గణనాథుడికి తొమ్మిది రోజుల పాటు పూజలు చేస్తారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గొప్ప దైవ భక్తులు అని,గణేష్ మండపాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులతో పాటు ఉచితంగా సదుపాయాలు కల్పించి, నిమజ్జనం,శోభాయాత్ర సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పకడ్బంధీగా చర్యలు తీసుకునేవారని కొనియాడారు. భావితరాలకు సురక్షితమైన పర్యావరణం కోసం మనమందరం కంకణబద్ధులమై”ఎకో ఫ్రెండ్లీ” వినాయకుడిని (మట్టితో చేసిన గణపతి) పూజిద్దాం అని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు. విఘ్నేశ్వరుడి కృపా కటాక్షాలతో విఘ్నాలన్నీ కూడా తొలిగిపోయి ప్రజలందరికి సకల శుభాలు కలిగి ఆయురారోగ్యాలతో, విజయాలు చేకూరి,కొత్త వెలుగులు నిండాలని,ప్రశాంతతను ప్రసాదించాలని ఎంపీ వద్దిరాజు ప్రార్థిస్తూ హృదయపూర్వక శు భాకాంక్షలు చెప్పారు.

# నల్లబెల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సాంబయ్య...

ప్రధాన కార్యదర్శిగా సట్ల రమేష్ గౌడ్...

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్



నల్లబెల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఈ ఎన్నికలో, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడిగా మిట్టగడపల సాంబయ్య (సాక్షి), ప్రధాన కార్యదర్శిగా సట్ల రమేష్ గౌడ్ ( ఆంధ్రజ్యోతి ) ఎన్నికయ్యారు. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా చిర్ర రమేష్ (జనం సాక్షి), కోశాధికారిగా గంగిశెట్టి నాగభూషణ్ (వార్త), ఉపాధ్యక్షుడిగా సామల వీరన్న (నవతెలంగాణ), ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పలువురు జర్నలిస్టులు ఎన్నికయ్యారు.నూతన అధ్యక్షుడు సాంబయ్య మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేసి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు.

# జగన్ కుటుంబానికి వాళ్ల హరీష్ రెడ్డి భరోసా

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ సింహాచలం జగన్ ఆర్థిక ఇబ్బందులు తాళలేక శనివారం ఆత్మహత్యకు పాల్పడిన విషాద సంఘటనపై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు (ఎన్ ఆర్ ఐ ) శ్రీ వాళ్ళ హరీష్ రెడ్డి మానవత్వంతో స్పందించారు. తన వంతుగా రూ. 1,00000( ఒక్క లక్ష) జగన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ప్రకటించారు. అదే విధంగా ఎన్ ఆర్ ఐ సెల్ విభాగం నుండి కూడా మరొక రూ. 1,00000 (ఒక్క లక్ష) అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మొత్తంగా జగన్ కుటుంబానికి రెండు లక్షలు ఆర్థిక సహాయంతో భరోసా కల్పిస్తూ, అండగా ఉంటామని హరీష్ రెడ్డి తెలిపారు. కాగా ఈ మొత్తాన్ని కుటుంబ సభ్యులకు త్వరలో అందజేయనున్నారు.

# సీఎం హామీకి మూడేళ్లు... సమగ్ర శిక్షా ఉద్యోగులకు న్యాయం ఎప్పుడు?

- పే స్కేలు (బేసిక్ పే) అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్





సమగ్ర శిక్షా ఉద్యోగులకు పే స్కేలు (బేసిక్ పే) అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి మూడేళ్లు పూర్తయినా, నేటికీ ఆ హామీ అమలు కాలేదని సమగ్ర శిక్షా ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 13-09-2023 న హన్మకొండ జిల్లాలోని ఏకశిలా పార్క్ వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగులు పే స్కేలు (బేసిక్ పే) అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సమ్మె చేస్తున్న సమయంలో, అప్పటి పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి సమ్మె శిబిరానికి వచ్చి ఉద్యోగులకు భరోసా కల్పించారని వారు గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోపు సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలన్నింటినీ పరిష్కరించి ఆదుకుంటామని, ఉద్యోగులను సగర్వంగా సచివాలయానికి ఆహ్వానించి పే స్కేలు (బేసిక్ పే) అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పిస్తామని నాడు హామీ ఇచ్చారని తెలిపారు.

అయితే నేడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా తమ సమస్యలపై కనీసం స్పందించకపోవడం పట్ల ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. నాడు సమగ్ర శిక్షా ఉద్యోగులు నిర్వహించిన సమ్మె, ధర్నా శిబిరాలకు వచ్చి మద్దతు తెలిపిన పలువురు నాయకులు నేడు కేబినెట్ మంత్రులుగా కొనసాగుతున్నప్పటికీ, తమ సమస్యల పరిష్కారానికి ఏ ఒక్కరూ స్పందించకపోవడం బాధాకరమన్నారు.

## 2025 జనవరి సమ్మె విరమణ ఒప్పందాన్ని అమలు చేయాలి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 2025 జనవరిలో సమగ్ర శిక్షా ఉద్యోగులు నిర్వహించిన సమ్మె సందర్భంగా, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా జరిగిన చర్చలు, సమ్మె విరమణ ఒప్పందంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు.

## సమ్మె విరమణ ఒప్పందం ప్రకారం:

1. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి, పే స్కేలు (బేసిక్ పే) అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించే అంశాన్ని మూడు నెలల్లోపు పరిష్కరించాలి.
2. ప్రతి సంవత్సరం రీ-ఎంగేజ్‌మెంట్ పేరుతో రెండు రోజులు ఉద్యోగం నుండి తొలగించే విధానాన్ని ఎత్తివేయాలి.
3. సమగ్ర శిక్షా ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలి.
4. అర్హులైన ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.
5. గతంలో నిర్వహించిన 29 రోజుల సమ్మె వేతనాలను వెంటనే చెల్లించి, మిగతా అన్ని ఆర్థికేతర అంశాలను వెంటనే పరిష్కరించాలి.

అయితే ఇప్పటి వరకు 29 రోజుల సమ్మె వేతనాలు కూడా అందలేదని, కనీసం ఆర్థికేతర అంశాలను కూడా పరిష్కరించలేదని సమగ్ర శిక్షా ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.పీఆర్సీలో పే స్కేలు ప్రకటించాలి త్వరలో ప్రకటించనున్న పీఆర్సీలో భాగంగా సమగ్ర శిక్షా ఉద్యోగులకు పే స్కేలు (బేసిక్ పే) అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న మిగతా ఆర్థికేతర అంశాలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యాశాఖ బాధ్యతలు కూడా చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు 19 వేల సమగ్ర శిక్షా ఉద్యోగుల కుటుంబాలకు న్యాయం చేయాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా వెంటనే స్పష్టమైన ప్రకటన విడుదల చేసి, తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సమగ్ర శిక్షా ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గణేష్ మండపాలకు ముందస్తు నమోదు.. అనుమతులు తప్పనిసరి

**- పోలీస్ పోర్టల్‌లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన తర్వాతే మండపాలు ఏర్పాటు చేయాలి: సీఐ విశ్వేశ్వర్**

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్



గీసుకొండ మండల పరిధిలో వినాయక విగ్రహాలు, మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు ముందస్తుగా ఆన్‌లైన్‌లో మండపం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని గీసుకొండ సీఐ విశ్వేశ్వర్ సూచించారు. మండపాల నిర్వాహకులు తెలంగాణ పోలీస్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ ఫారం పూర్తి చేసిన అనంతరం, నిబంధనల ప్రకారం పోలీసులతో పాటు సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందాలని తెలిపారు. అన్ని అనుమతులు పొందిన తర్వాతే నిబంధనలకు అనుగుణంగా వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ముందుగానే రిజిస్ట్రేషన్, అవసరమైన అనుమతుల ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సీఐ విశ్వేశ్వర్ కోరారు. ఉత్సవ నిర్వాహకులు ఈ సూచనలను గమనించి పోలీసులకు సహకరించాలని తెలిపారు.

# హిందీ.. భాషకు మించిన సాంస్కృతిక వారసత్వం

**- సంస్కృతి, సాహిత్యం, భావవ్యక్తీకరణకు వారధిగా హిందీ: పూస కిషోర్**

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్

హిందీ కేవలం సంభాషణకు ఉపయోగించే భాష మాత్రమే కాదని.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్యం, భావోద్వేగాలతో ముడిపడిన సాంస్కృతిక వారసత్వమని జెడ్పీహెచ్ఎస్ ఎలుకుర్తి హవేలి హిందీ ఉపాధ్యాయుడు పూస కిషోర్ అన్నారు. హిందీ దినోత్సవం సందర్భంగా భాష ప్రాధాన్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి, భావితరాలకు దాని గొప్పతనాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. హిందీ సరళత, మాధుర్యం, సమృద్ధమైన పదసంపదతో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజల మధ్య భావాల పరస్పర మార్పిడికి హిందీ ఒక ముఖ్యమైన వారధిగా నిలుస్తోందన్నారు. సుదీర్ఘ చరిత్రతో పాటు విశిష్టమైన సాహిత్య సంపద హిందీ భాష సొంతమని పేర్కొన్నారు. కబీర్‌దాస్, సూరదాస్, తులసీదాస్ వంటి కవులు హిందీ సాహిత్యాన్ని ప్రజలకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించారని, భారతేందు హరిశ్చంద్ర, మహావీర్ ప్రసాద్ ద్వివేది, మున్షీ ప్రేమ్‌చంద్ వంటి సాహితీవేత్తలు ఆధునిక హిందీ అభివృద్ధికి విశేష కృషి చేశారని పూస కిషోర్ వివరించారు. వారి రచనలు భాషా వికాసంతో పాటు మానవతా విలువలు, ప్రేమ, భక్తి, సామాజిక చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందించాయని అన్నారు.

**హిందీ దినోత్సవానికి ప్రత్యేక ప్రాధాన్యం**

1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగ సభ హిందీని సంఘ అధికార భాషగా ఆమోదించిన సందర్భంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న హిందీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పూస కిషోర్ తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రసంగాలు, వ్యాసరచన, కవితా పఠనం, వాదోపవాదాలు, ప్రశ్నోత్తరాలు వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో హిందీపై ఆసక్తి, అవగాహన పెంపొందించాలని సూచించారు.

**సాంకేతిక యుగంలోనూ విస్తరిస్తున్న హిందీ**

ప్రస్తుత డిజిటల్ యుగంలో హిందీ వినియోగం మరింత విస్తరిస్తోందన్నారు. సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్, డిజిటల్ వార్తా వేదికలు, ఆన్‌లైన్ విద్య, సినిమాలు, టెలివిజన్, సంగీతం వంటి రంగాల్లో హిందీకి విస్తృత ఆదరణ లభిస్తోందని తెలిపారు. సాంకేతికతను



అందిపుచ్చుకుంటూ హిందీ తన పరిధిని దేశ సరిహద్దులు దాటి విస్తరించుకుంటోందన్నారు. విద్యార్థులు హిందీని కేవలం ఒక పాఠ్యాంశంగా కాకుండా భారతీయ సాహిత్యం, సంస్కృతి, చరిత్రను అర్థం చేసుకునే సాధనంగా చూడాలని పూస కిషోర్ సూచించారు. హిందీని గౌరవించడంతో పాటు దేశంలోని అన్ని భారతీయ భాషలను గౌరవించడం ద్వారా భాషా వైవిధ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. భాషను గౌరవించడం అంటే దాని గొప్ప వారసత్వాన్ని భావితరాలకు అందించడమేనని, హిందీ అభివృద్ధిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలని పూస కిషోర్ పేర్కొన్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్ఫూర్తితో అశ్వరావుపేట ప్రముఖులకు విత్తన గణపతులు అందజేత

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్




విత్తన గణపతులతో పర్యావరణ పరిరక్షణ: మాజీ సర్పంచ్ సాధు జ్యోత్స్న బాయి అభినందనీయ చొరవ! గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్ఫూర్తితో అశ్వారావుపేట ప్రముఖులకు 'విత్తన గణపతులు' అందజేత : గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ స్ఫూర్తితో చేపట్టిన 'విత్తన గణపతులు' కార్యక్రమానికి అశ్వారావుపేటలో విశేష స్పందన లభిస్తోంది. సంప్రదాయంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఊట్లపల్లి మాజీ సర్పంచ్ సాధు జ్యోత్స్న బాయి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని హైదరాబాద్ నుంచి విత్తన గణపతులను తెప్పించి అశ్వారావుపేట నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులకు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, సబ్-ఇన్‌స్పెక్టర్ యాయతి రాజు, బీఆర్ఎస్ నాయకురాలు కాసాని నాగ శేషా పద్మ, కౌన్సిలర్ ఉదయ జ్యోతిలకు ఆమె స్వయంగా విత్తన గణపతులను బహుకరించారు. వినాయక చవితి అనంతరం నిమజ్జనానికి బదులుగా విత్తన గణపతులను నేలలో నాటడం ద్వారా మొక్కలను పెంచవచ్చని జ్యోస్నా భాయ్ తెలిపారు. పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించి, పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం సాధు జ్యోత్స్న బాయి చేపట్టిన ఈ చొరవను స్థానిక నాయకులు, ప్రజలు అభినందిస్తున్నారు.

# పటేల్ విగ్రహానికి పాలాభిషేకం

**- విమోచన చరిత్రను విస్మరించడం అమరవీరుల త్యాగాలను అవమానించడమే**

**- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం కాశీబుగ్గ వెంకట్రామ జంక్షన్‌లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేసి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి, హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన పాత్ర చరిత్రలో



చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను, పటేల్ సేవలను నేటి తరం స్మరించుకోవాలని అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు విమోచన దినోత్సవ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ విమోచన దినోత్సవానికి అధికారిక గుర్తింపు ఇవ్వడంలో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని గంట రవికుమార్ విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తెలంగాణ చరిత్రను, అమరవీరుల త్యాగాలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంఐఎం ఒత్తిళ్లకు తలొగ్గి విమోచన దినోత్సవాన్ని నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని విమర్శించారు. విమోచన పోరాట చరిత్రను భావితరాలకు అందించడం, స్వేచ్ఛ కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను గౌరవించడం ప్రభుత్వాల బాధ్యత అని గంట రవికుమార్ అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు బైరి నాగరాజు, జిల్లా నాయకులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి, మార్టిన్ లూథర్, బైరి శ్యాంసుందర్, మాచర్ల దీన్ దయాల్, గోగికార్ అనిల్ కుమార్, అంకాల జనార్ధన్, నోముల రతన్, కూచన క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డీజే వద్దు బాజా ముద్దు -సీఐ ప్రవీణ్ కుమార్

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్



గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సిఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. డీసీపీ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ధర్మారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండప నిర్వాహకులతో ఎస్సై ఇ. శ్రీకాంత్ ఆధ్వర్యంలో గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఎట్టి పరిస్థితుల్లోను డీజే లకు అనుమతి లేదని బాజ లు వంటి వాటితో నిమజ్జనం చేసుకోవాలని స్పష్టం చేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

# రోహిణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు 'బెస్ట్ న్యూరాలజీ హాస్పిటల్ అఫ్ ది ఇయర్- 2026' అవార్డు

**- రోహిణి హాస్పిటల్ డైరెక్టర్,డా. పెసరు విజయచందర్ రెడ్డి**

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్

హెచ్ఎంటివి ద హన్స్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహించిన ఆర్థో , న?యూరో, స్పైనే డ పెయిన్ కేర్ కాన్లవే డ అవార్డ్స 2026లో హనుమకొండలోని రోహిణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రతిష్టాత్మక "బెస్ట్ నీవ్న?రాలజీ హాస్పిటల్ అఫ్ ద ఇయర్ -- 2026" అవార్డును అందుకుంది. ఈ అవార్డును రోహిణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డా. పెసరు విజయచందర్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా డా. పెసరు విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ, రోహిణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు ఈ ప్రతిష్టాత్మక అవార్డు రావడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. హాస్పిటల్ డైరెక్టర్లు, ప్రమోటర్లు, కన్సల్టెంట్లు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది సమిష్టి కృషి, అంకితభావానికి ఈ అవార్డు గుర్తింపు అని తెలిపారు. రోగులకు



అత్యాధునిక వైద్య సదుపాయాలు, నాణ్యమైన చికిత్స అందించడమే రోహిణి హాస్పిటల్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. న్యూరాలజీ, న్యూరోసర్జరీ, స్పైన్ కేర్, ఆర్థోపెడిక్స్, పెయిన్ మేనేజ్‌మెంట్ మరియు రిహాబిలిటేషన్ రంగాల్లో మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. హనుమకొండతో పాటు ఉత్తర తెలంగాణ ప్రాంత ప్రజలకు రోహిణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలకు ఈ అవార్డు ఒక ప్రత్యేక గుర్తింపుగా నిలిచిందని డా. విజయచందర్ రెడ్డి తెలిపారు.

TGTEL/25/A0827
ప్రజా దివాన్
తెలుగు దినపత్రిక
14-09-2026

# లోక్ అదాలత్ లో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లే

**- ఇల్లందు జడ్జి స్వరూప కాటం.**



సెప్టెంబర్ 13 ప్రజాదివాస్
ఇల్లందు కోర్టు ఆవరణం నందు ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్జి స్వరూప కాటం హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న రాజీ పడదగిన పోలీస్ కేసులు, గృహ హింస కేసులు, మనోవర్తి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, సివిల్ ధావాలు ఇట్టి కేసులు ఇరు వర్గాలు వచ్చి పంతాలకు పోకుండా రాజీ కుదుర్చుకున్నట్టయితే తమ విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకున్న వారు అవుతారని, ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పై కోర్టు వెళ్లి అప్పీల్ చేసుకుని అవకాశం కూడా ఉండదని, ఇరు వర్గాలు కూడా గెలిచినట్లే అవుతుందని తెలిపారు. కావున కక్షిదారులు ఈ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. శనివారం లోక్ అదాలత్ లో 583 కేసులు పరిష్కరించబడ్డాయి అని తెలిపారు. ఇల్లందు మండల న్యాయాధికార సంస్థ ఆధ్వర్యంలో జడ్జి చేతులమీదుగా కక్షిదారులకు అరటి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్. కే. యం. డి కాసిం, సీనియర్ న్యాయవాదులు బాలకృష్ణ, దంతాల ఆనంద్, పప్పుల గోపీనాథ్, జూనియర్ న్యాయవాదులు కీర్తి కార్తిక్, మామిడి సత్య ప్రకాష్, పైల జయప్రకాష్, కే. ఉమామహేశ్వరరావు ఎస్, సత్యనారాయణ దొర, ఎస్. బన్సీలాల్, కోర్టు సూపర్డెంట్ శ్రీరంగం రామకృష్ణ, పోలీస్ మరియు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రేజీ కిడ్స్ విజయోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహణ



సెప్టెంబర్ 13 ప్రజాదివాస్
పాల్వంచ: పాల్వంచకు చెందిన ఎక్స్ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన టైకా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్లో అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులను అభినందిస్తూ "క్రేజీ కిడ్స్ సక్సెస్ మీట్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అదనపు కమాండెంట్ పి. కోటేశ్వరరావు హాజరై కరాటే పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తూ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎక్స్ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ కోనే సూరిబాబు మాట్లాడుతూ, తమ అకాడమీ విద్యార్థులు టైకా కరాటే టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. విద్యార్థుల విజయానికి నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కరాటే క్రీడ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ధైర్యం, ఆరోగ్యకరమైన జీవన విధానం పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో టైకా కరాటే టోర్నమెంట్ విజేతలు, వారి తల్లిదండ్రులు, ఎక్స్ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సభ్యులు, కరాటే శిక్షకులు తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో అడ్వాన్స్ రోబోటిక్ సర్జరీ సేవలను విస్తరిస్తున్నాం మంత్రి దామోదర రాజనరసింహ.






**- అత్యాధునిక వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులలో సామాన్యులకు ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నాం .**

**- రాజీవ్ ఆరోగ్య శ్రీ లో ఉచితంగా 90 శాతం సర్జరీ లను అందిస్తున్నాం.**

**- స్టేట్ లెవల్ మల్టీ స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ వర్క్ షాప్ ప్రారంభోత్సవం లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి.**

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్
రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు సనత్ నగర్ లోని డా. మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ఆసుపత్రిలో స్టేట్ లెవల్ మల్టీ స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఈ వర్క్ షాప్ లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో రూపొందించిన మెడికల్ రోబోటిక్ ఎక్విప్మెంట్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లను పరిశీలించారు. వాటి వినియోగం పై నిపుణులతో చర్చించారు. వైద్య రంగంలో రోబోటిక్ సర్జరీ సేవలపై చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు వర్క్ షాప్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్క్ షాప్ లో పాల్గొన్న అడ్వాన్సుడ్ రోబోటిక్ సర్జరీ నిపుణులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రం లో వైద్య సేవల బలోపేతం పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఫార్మా హబ్ గా తెలంగాణ రాష్ట్రం లో వైద్య ఆరోగ్య సేవల రంగంలో బ్రాండ్ గా విస్తరించేందుకు నూతనంగా టిమ్స్ , ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నామన్నారు. వైద్య రంగంలో వస్తున్న ఆధునిక పోకడలను అందిపుచ్చుకునేందుకు మెడికల్ కాలేజీ లను బలోపేతం చేస్తున్నామన్నారు. నాణ్యమైన వైద్య విద్య అందించేందుకు డాక్టర్స్ , నర్సింగ్ సిబ్బంది, నిపుణులను తయారు చేయటానికి ఆధునిక స్కిల్స్ తో శిక్షణ ఇస్తున్నామన్నారు. మెడికల్ కాలేజీలు, జి జి హచ్ ఆసుపత్రుల లో వచ్చే 6 నెలల్లో అడ్వాన్సుడ్ రోబోటిక్ సర్జరీ సేవలను అందుబాటులోకి తేచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వం లో వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టిందన్నారు. దేశం లో రోబోటిక్ సర్జరీ పితామహుడు డా సుధీర్ శ్రీవాత్సవ గారి సేవలను తెలంగాణ రాష్ట్రంలో ఉపయోగించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే రోబోటిక్ సర్జరీ సేవలలో ముందడుగు వేశామన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో అనతి కాలంలోనే 1000 రోబోటిక్ సర్జరీ లను నిర్వహించిన ఘనత సాధించిందన్నారు. రాష్ట్రంలో రోబోటిక్ సర్జరీ సేవలను వచ్చే ఆరు నెలల్లో వేగంగా విస్తరిస్తామన్నారు. రాష్ట్రంలో ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ , టీమ్స్ ఆస్పత్రులలో, నూతనంగా నిర్మిస్తున్న ఉస్మానియా ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రి, నీలోఫర్, వరంగల్ లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లతో పాటు రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఉన్న జి జి హెచ్ లలో అడ్వాన్సుడ్ రోబోటిక్ సర్జరీ సేవలను విస్తరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న టీమ్స్, ఉస్మానియా హాస్పిటల్ ల నిర్మాణం పూర్తవుతే 40 వేల పైన బెడ్లు అందుబాటులోకి వస్తాయన్నారు. మెడికల్ టూరిజం పాలసీలో భాగంగా టీమ్స్ ఆస్పత్రిలో 100 బెడ్ల ను ఇంటర్నేషనల్ పేషంట్ల కోసం అందుబాటులో ఉంచామన్నారు. రాష్ట్రంలో క్యాన్సర్ కేర్, ట్రామా కేర్ పాలసీ లను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రం లో 102 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కొత్తగా మరో 79 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అడ్వాన్స్ రోబోటిక్ సర్జరీ సర్వీస్ హబ్ గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డి యం ఈ డా. వాణి, టీమ్స్ డైరెక్టర్ డా. నరేంద్ర కుమార్, డా. బీరప్ప, డా. విమల థామస్, డా. సుధీర్ శ్రీవాత్సవ, డా. రాజ్ గబ్బియే లు పాల్గొన్నారు.

# అర్థం రాజు మరణం తీవ్ర విచారకరం ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**



సెప్టెంబర్ 13 ప్రజాదివాస్
హనుమకొండ జిల్లా దామెర గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్థం రాజు ఆదివారం మరణించారు. వారి మరణవార్త తెలిసిన వెంటనే హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దామెర గ్రామానికి చేరుకుని, అర్థం రాజు పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి అంత్యక్రియల్లో పాల్గొని, శోకసప్తప్త కుటుంబ సభ్యులను పరామర్శించి తన గాఢ సానుభూతిని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం వారు చేసిన సేవలు ఎల్లప్పుడూ స్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, స్థానిక సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని మృతునికి అంజలి ఘటించారు.

# రీల్స్‌లో కాదు.. రియల్ లైఫ్‌లో ఆరోగ్యం ముఖ్యం

**- యువత వ్యాయామం, క్రీడల వైపు అడుగులు వేయాలి..**

**- 'రన్ అండ్ రైడ్'లో భాగస్వాములు కావాలి:**

**- హెడ్ కానిస్టేబుల్ జయరాజ్**

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్
యువత రీల్స్ చూస్తూ సమయం గడపడం కంటే.. ఆరోగ్యాన్ని కాపాడుకునేలా క్రీడలు, వ్యాయామం, పరుగు, సైక్లింగ్ వంటి శారీరక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ట్రైసిటీ వరంగల్ అసోసియేషన్ ప్రముఖ సభ్యుడు, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ పిలుపునిచ్చారు. ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ ఏజే ప్యాడిల్స్ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకు 'రన్ అండ్ రైడ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రస్తుత జీవనశైలిలో శారీరక శ్రమ తగ్గిపోవడం, ఎక్కువ సమయం కూర్చుని ఉండటం వంటి అలవాట్లు ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయని జయరాజ్ పేర్కొన్నారు. ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం, నడక, పరుగు, సైక్లింగ్ లేదా క్రీడలకు కేటాయించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చన్నారు. 'రన్ అండ్ రైడ్'ను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా.. యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంచే ఉద్యమంగా చూడాలని ఆయన సూచించారు.



"యూత్ రీల్స్ చూడటంలో కాదు.. రియల్ లైఫ్‌లో ఆరోగ్యంగా ఉండటంలో ఆనందాన్ని వెతుక్కోవాలి. ఆరోగ్యమే నిజమైన సంపద. 'రన్ అండ్ రైడ్'లో పాల్గొని మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు ఇతరుల్లోనూ ఆరోగ్యంపై అవగాహన కల్పిద్దాం" అని జయరాజ్ పిలుపునిచ్చారు.

# గౌరబోయిన మనోజ్ గారి మరణం చాలా బాధాకరం......

**- నువ్వు మా మధ్య లేనప్పటికీ......**

**- నీ జ్ఞాపకాలు ఎప్పటికీ మా గుండెల్లో ఉంటాయి......**



గౌరబోయిన మనోజ్ గారి అంత్యక్రియలకు హాజరై వారి పాడే మోసిన మేడారం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్ గారు......రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారి ఆదేశాల మేరకు , జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచనల మేరకు....తేదీ:- 13.09.2026 ఆదివారం అనగా ఈరోజున తాడ్వాయి మండలం , గంగారాం గ్రామానికి చెందిన గౌరబోయిన మనోజ్ గారు అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి , వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి , వారి భౌతికకాయానికి పూల మాల వేసి నివాళి అర్పించి , వారి పాడే మోసిన మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్ గారు......మనోజు గారి మరణంతో కుటుంబ సభ్యులు , గ్రామంలో ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు......

# విఘ్నాలను కాదు అవివేకాన్ని తొలగిద్దాం. వివేకంతో జీవిద్దాం!

- మట్టి గణపతిని పూజిద్దాం. పర్యావరణాన్ని కాపాడుకుందాం.
- జాటోతు తన్వేష్ నాయక్...

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్



చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో వినాయక చవితి సందర్భంగా విఘ్నాలను కాదు. అవివేకాన్ని తొలగిద్దాం. మట్టి వినాయకుని భక్తితో పండుగను పర్యావరణ హితంగా నిర్వహిస్తూ మట్టి గణపతులను పూజించి వివేకంతో జీవిద్దామని,జాటోతు తన్వేష్ నాయక్ పాపయ్యపేట గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారైన విగ్రహాల వల్ల చెరువులు, నీటి వనరులు కలుషితమవుతున్నాయని తెలిపారు. ప్రకృతి నుంచి వచ్చిన గణపతిని తిరిగి ప్రకృతిలోనే కలిపేద్దాం. అనేక సమస్యలకు నేడు సమాజం ఎదుర్కొంటున్న మూల కారణం ప్లాస్టిక్ వినియోగం నీటి వృధా పర్యావరణ కాలుష్యం, డీజేలా శబ్ద కాలుష్యం, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను పూజిద్దాం. పండుగ భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. అని జాటోతు తన్వేష్ నాయక్ అన్నా రు. ప్రతి కుటుంబం మట్టి గణపతిని ప్రోత్సహించి, భావితరాల కు స్వచ్ఛమైన ప్రకృతిని అందించేందుకు భాగస్వాములు కావాలని కోరారు. ప్రకృతిని కాపాడటమే నిజమైన భక్తి అని పేర్కొన్నారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ



రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 13 ప్రజాదివాస్

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించిందని, దీని ద్వారా అనేక కేసులు పరిష్కారమయ్యాయని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు రూ.2,79,030/- పైగా రిఫండ్ మొత్తాన్ని అందజేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా రాజీకి అవకాశం ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టగా, జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న 228 కేసులు, 56 పెట్టి కేసులు, 823 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు, 11456 ట్రాఫిక్ చలాన్ కేసులు, 75 సైబర్ క్రైమ్ కేసులు విజయవంతంగా పరిష్కరించబడ్డాయని తెలిపారు.అదేవిధంగా సైబర్ నేరాల బాధితులకు సంబంధించిన వివిధ బ్యాంకు ఖాతాల్లో నిలుపుదల చేసిన రూ.2,79,030/- మొత్తాన్ని బాధితులకు తిరిగి అందజేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు."రాజీ మార్గమే రాజమార్గం" అనే భావనతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కేసుల పరిష్కారానికి కృషి చేసిన కోర్టు మానిటరింగ్ ఎస్ఐ శ్రావణ్ యాదవ్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుళ్లు, వివిధ పోలీస్ స్టేషన్ల కోర్టు కానిస్టేబుళ్లు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.లోక్ అదాలత్ విజయవంతం కావడంలో సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్రతినిధులకు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

# సింగపూర్ లో ఘనంగా 'మెగా రక్తదాన శిబిరం'

- (తెలంగాణ శ్రీనివాస సంస్థ ఆధ్వర్యంలో మానవతా దృక్పథం)

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్

విదేశాల్లో ఉన్నప్పటికీ మాతృభూమి సాంప్రదాయాలను, సామాజిక బాధ్యతను మరవకుండా తెలుగువారు మరోసారి తమ సేవా నిరతిని చాటుకున్నారు. జగిత్యాల జిల్లా వెలుగటూరు మండలం వెలగటూర్ గ్రామ వాస్తవ్యులు ఉపాధి కోసం సింగపూర్ దేశం వెళ్లి అక్కడ మాతృభూమి సాంప్రదాయాలను సామాజిక బాధ్యతను మరవకుండా తెలంగాణ శ్రీనివాస సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం (13-09-2026) సింగపూర్‌లోని వెస్ట్‌గేట్ వద్ద



ఏర్పాటు చేసిన 'మెగా రక్తదాన శిబిరం' అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా పలువురు ఎన్ఆర్ఐ (చీ=×) తెలుగువారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఆపదలో ఉన్న వారికి రక్తం అందించి ప్రాణదాతలుగా నిలవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి సంస్థ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రశంస పత్రాలు అందించారు ఇలాంటి సామాజిక కార్యక్రమాలు భవిష్యత్తులను మరిన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు వెల్లడించారు ఈ రక్తదాన శిబిరంలో పెద్ది శేఖర్, బైర రవి, ఎం.డి. రమ్జాన్, కదర్ల శ్యామ్, కండ్లే ప్రశాంత్, నెరెళ్ల శ్రీనివాస్, అనిల్, తిర్రి వెంకటేష్, జెల్ల ప్రవీణ్, ఉర్మల్ల సామి, గంగాధర్, మార్వాక నర్సన్న, కొండ నవీన్, రామ్‌సుందర్, రాజ్‌కుమార్, ఏట్ల లక్ష్మణ్, రాజు తదితర ముఖ్య సభ్యులు మరియు స్థానిక తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయం నందు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేసిన పాలకవర్గం

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్

పర్యావరణ పరిరక్షణలో భాగంగా దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఆదివారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, పాలక వర్గ సభ్యులు 100 మట్టి వినాయక విగ్రహాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ మట్టి గణపతి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఆధ్యాత్మికంగా కూడా ఎంతో మంచి జరుగుతుంది అని, వినాయక చవితి పండుగను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి అని తెలిపారు. ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే చర్యలను వ్యతిరేకిస్తూ పండుగల సాంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతగా మనమందరము మట్టి వినాయకుడు ముద్దు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో వద్దు అనే భావన ప్రతీ ఒక్కరిలో కలిగే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పాలక వర్గ సభ్యులు ప్రతీ ఒక్కరికీ ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాలస్వామి, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, పసుమర్తి



కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు, సిబ్బంది కొప్పర్తి శ్రీనివాసరావు, కాకాని గణేష్, భీమా శ్రీనివాసరావు, రాఘవులు, బసవయ్య, గ్రామస్తులు శంకరవర అయ్యప్ప, పామర్తి సర్వేశ్వరరావు, చవ్వా వెంకట్, కోకిలంపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నాటి సాయుధ తెలంగాణ రైతాంగ పోరాట యోధులకు ఘన నివాళి

భూమి కోసం, ఆత్మగౌరవం కోసం, రాజ్యాధికారం కోసం, ప్రజా సమస్యలపై పోరాటం అవసరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ ప్రారంభ సభలో ఎంసీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ తేదీ 13-09-2026 రోజున ఎంసీపీఐ(యు) మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ వారోత్సవాల ప్రారంభ సభ మియాపూర్ ఓంకార్ నగర్ లో కామ్రేడ్ డి. రంగస్వామి గారి అధ్యక్షతన జరిగింది.తొలుత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల చిత్రపటాలకు పూలమాల వేసి, అనంతరం అమరవీరులకు 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం సభను ఉద్దేశించి ఎంసీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ... నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కేవలం భూమి, భుక్తి, విముక్తి కోసమే కాకుండా లెవీ గల్లాలకు వ్యతిరేకంగా, మహిళలపై అత్యాచారాలకు



వ్యతిరేకంగా, హక్కు పత్రాల కోసం, ఆత్మగౌరవ రక్షణ కోసం, సామాజిక న్యాయం కోసం జరిగిందన్నారు. ఈ పోరాటంలో 4000 మంది అమరత్వం పొందారని, 3000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం వలన ప్రజలు ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం పొందారని అన్నారు. ఆ ఫలాలనే నేటికీ తెలంగాణ సమాజం భాషా, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రయోజనాలుగా అనుభవిస్తోందన్నారు.నీళ్లు, నిధులు, నియామకాలు, సామాజిక తెలంగాణ పేరుతో సాధించిన తెలంగాణలో 16 ఏండ్లుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ రాజకీయ అధికారం కోసం పాకులాడుతున్న తీరు, రాష్ట్రంలో సాయుధ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించి బీజేపీ రాజకీయ లబ్ధి కోసం ఆరాటపడుతున్న తీరు కనిపిస్తోందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో వైద్యం, విద్య, కూడు, గూడు ఉచితంగా అందాలని, ప్రజా సమస్యలపై ప్రజలు పోరాటం చేస్తేనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరులకు అర్పించే నిజమైన నివాళులని, ఆ దిశగా ఎంసీపీఐ(యు) సాగుతుందని అన్నారు.ఈ సభలో ఎంసీపీఐ(యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు కె. సుకన్య, తాండ్ర కళావతి, కర్ర దానయ్య, సభ్యులు జి. శివాని బి. విమల జి. లలిత, మియాపూర్ డివిజన్ సభ్యులు బి. అరుణ ఇషాక్ స్థానిక పార్టీ సభ్యులు అనిత అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.డి. రంగస్వామి ఎంసీపీఐ(యు) ఓంకార్ నగర్ గ్రామ కార్యదర్శి

# టీడీపీలోకి 12 వైసీపీ కుటుంబాలు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమక్షంలో చేరికలు

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్



కూటమి ప్రభుత్వ పాలనకు ప్రజల మద్దతు నందిగామ నియోజకవర్గంలో కొనసాగుతున్న టీడీపీ బలోపేతం చందర్లపాడు మండలం పాత బెల్లంకొండవారిపాలెం గ్రామానికి చెందిన 12 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు నందిగామలోని తన కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి ఈ చేరికలే నిదర్శనమని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుండగా నందిగామ నియోజకవర్గంలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు పార్టీలో చేరిన కుటుంబాలకు సముచిత గౌరవం ప్రాధాన్యత కల్పిస్తూ గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని సౌమ్య పేర్కొన్నారు పాత బెల్లంకొండవారిపాలెంలో వైసీపీ నుంచి టీడీపీలోకి 12 కుటుంబాల చేరికతో గ్రామంలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడిందని కూటమి నేతలు హర్షం వ్యక్తం చేశారు.

# పర్యావరణాన్ని కాపాడదాం మట్టి గణపతిని పూజిద్దాం

- మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్
- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వేములవాడ / సెప్టెంబర్ 13 ప్రజాదివాస్
దాతల సహకారంతో గత ఆరు సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వేములవాడలోని ప్రధాన కూడలిలో భక్తులకు గంగ మట్టి ప్రతిమలు అందజేయడం జరిగిందని భక్తితో చేసే ఇలాంటి కార్యక్రమానికి సహకారం అందించిన దాతలు అందరికీ మరియు సేవా కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్టు సభ్యులకు ట్రస్టు నిర్వాహకులు మహేష్ కృతజ్ఞతలు తెలియజేశారు ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడం మన బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో చేసిన గణేశుని ప్రతిమలు వాడకుండా మట్టితో చేసిన గణపతులన్నీ పూజించాలని అంతే కాకుండా ప్రతి ఒక్కరూ తమ విధిగా ఒక మొక్క నాటాలని దీనివల్ల మనకు సమృద్ధిగా వర్షాలు పడే అవకాశాలు ఉంటాయని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్రస్టు సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ సగ్గు రాహుల్ పసుల శ్రీనివాస్ నాగుల చంద్రశేఖర్ చల్ల సత్తయ్య గొండ ప్రసాద్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్ వొడ్యాల వేణు డాక్టర్ రవీందర్ గొంగళ్ళ రవికుమార్ నక్క వేణు పాత సంతోష్ నంది సాయికుమార్ మామిడిపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# తక్షణమే పీఆర్సీని 51 శాతం ఫిట్‌మెంట్ తో ప్రకటించాలి.

- టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ విజ్ఞప్తి.

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్

ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబంధించిన పీఆర్సీని 51 శాతం ఫిట్ మెంట్ తో 18 సెప్టెంబర్ లోగా ఇచ్చిన హామీల ప్రకారం ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ పీఆర్సీ చైర్మన్ శివశంకర్ నుంచి పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి అధ్యయనం చేశాకే 51శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలని లేని పక్షంలో ఉద్యమం తీవ్రస్థాయిలో ఉంటుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లలు ఆవేదన ఉద్వేగంతో ఉన్నారని తమతమ రాష్ట్ర నాయకుల ఓదార్పు తో సంయమనం పాటిస్తున్నారన్నారు. స్వయానా ముఖ్యమంత్రి హామీ ఇచ్చాక ఉద్యమం విరమించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి తమ హామీలను స్థాయికి తగ్గట్టుగా నిలబెట్టుకోవాలని సవినయంగా విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు సంబంధించి 6 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణమే 3 డీఏలను విడుదల చేయాలన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించి వేయిల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి క్లియరెన్స్‌కు ప్రతి నెలా రూ.2వేల కోట్లను విడుదల చేయాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఖాద్రీ డిమాండ్ చేశారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించాలి

- మండప నిర్వాహకులు పోలీసు శాఖ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: డీఎస్పీ శ్రీనివాసులు

వేములవాడ / సెప్టెంబర్ 13 ప్రజాదివాస్
గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు సూచించారు. మండపాల నిర్వాహకులు పోలీసు, విద్యుత్, అగ్నిమాపక శాఖల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.వేములవాడ పట్టణంలోని మహాదేవ్ ఫంక్షన్ హాల్‌లో వేములవాడ రూరల్ పోలీసులు గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గణేష్ మండపాల ఆన్‌లైన్ నమోదు, సీసీ కెమెరాల ఏర్పాటు, మండపాల వద్ద వాలంటీర్ల నియామకం, అగ్నిమాపక భద్రతా చర్యలు, ట్రాఫిక్ నిబంధనల పాటింపు వంటి అంశాలపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. డీజేలు, టపాసులు, అసభ్యకర కార్యక్రమాలు, మద్యం సేవనం, ఇతరులను కించపరిచే నినాదాలు, ఫ్లెక్సీలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే లౌడ్‌స్పీకర్ల వినియోగానికి అనుమతి ఉంటుందని తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్–112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అనంతరం విద్యుత్ శాఖ ఏఈ స్రవంతి మాట్లాడుతూ మండపాల వద్ద విద్యుత్ భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని, విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై ప్రశాంత్ రెడ్డి, ఫైర్ శాఖ సిబ్బంది, అధికారులు మరియు గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.



ప్రత్యామ్నాయ శీర్షికలు

1. గణేష్ ఉత్సవాల్లో భద్రతకు పెద్దపీట వేయాలి: డీఎస్పీ శ్రీనివాసులు
2. డీజేలు, టపాసులకు నో.. ప్రశాంతంగా గణేష్ నవరాత్రులు జరుపుకోండి
3. గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసుల కీలక సూచనలు
4. నియమాలు పాటిస్తేనే ఉత్సవాలు విజయవంతం: డీఎస్పీ
5. గణేష్ నవరాత్రుల నిర్వహణపై నిర్వాహకులతో పోలీసుల సమీక్ష సమావేశం

# లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించిందని, దీని ద్వారా అనేక కేసులు పరిష్కారమయ్యాయని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు రూ.2,79,030/– పైగా రిఫండ్ మొత్తాన్ని అందజేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా రాజీకి అవకాశం ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టగా, జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న 228 కేసులు, 56 పెట్టి కేసులు, 823 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు, 11456 ట్రాఫిక్ చలాన్ కేసులు, 75 సైబర్ క్రైమ్ కేసులు విజయవంతంగా పరిష్కరించబడ్డాయని తెలిపారు.అదేవిధంగా సైబర్ నేరాల బాధితులకు సంబంధించిన వివిధ బ్యాంకు ఖాతాల్లో నిలుపుదల చేసిన రూ.2,79,030/– మొత్తాన్ని బాధితులకు తిరిగి అందజేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు.”రాజీ మార్గమే రాజమార్గం” అనే భావనతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కేసుల పరిష్కారానికి కృషి చేసిన కోర్టు మానిటరింగ్ ఎస్ఐ శ్రావణ్ యాదవ్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుళ్లు, వివిధ పోలీస్ స్టేషన్ల కోర్టు కానిస్టేబుళ్లు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.లోక్ అదాలత్ విజయవంతం కావడంలో సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్రతినిధులకు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

# 150 మంది భక్తులకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం

- అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న
- మై వేములవాడ సేవా ట్రస్ట్

వేములవాడ / సెప్టెంబర్ 13 ప్రజాదివాస్
ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1982 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున భీమేశ్వర ఆలయం వద్ద 150మంది పేదలకు అన్నార్తులకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటిఅన్నదాతలుగా పుట్టినరోజు సందర్భంగా ప్రతాప ఉమేష్ శర్మ వాణి దంపతులు శాశ్వత అన్నదాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వర రావు స్నేహాలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు శిరీష సాయిచంద్ర దంపతులు శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని, పుట్టినరోజు పెళ్ళిరోజు, ఇతరత్ర కార్యక్రమా లకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట అన్నదానం చేయాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 9246939388 కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ గొండ ప్రసాద్ సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ చల్లా సత్తయ్య గొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# మట్టి గణపతులను పంపిణీ చేసిన సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ

- పర్యావరణ పరిక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్

గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణంలో మట్టి వినాయక విగ్రహాలను సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ ఉప సర్పంచ్ తో కలిసి గ్రామస్తులకు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా పకృతిని కాపాడుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు లక్ష్మయ్య, పరశురాం గౌడ్ , లింగంపల్లి అనిల్, ములకల అంజయ్య, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి తల్లి హత్య.. వెలుగులోకి కీలక విషయాలు



సెప్టెంబర్ 13 ప్రజాదివాస్
గుంటూరు జిల్లా పొన్నూరులోని క్యాబిన్ పేటకు చెందిన ఈవూరు లక్ష్మి (48) అనే మహిళను ప్రియుడితో కలిసి కుమార్తె పుష్పలత హత్య చేసింది. ఈ కేసులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పుష్పలత భర్త చనిపోవడంతో కుమారుడితో కలిసి తల్లి వద్దే ఉంటోంది. ఈ క్రమంలో రాజా అనే వ్యక్తితో పరిచయం ఏర్పడగా.. అది వివాహేతర బంధానికి దారితీసింది. అయితే అతడికి దూరంగా ఉండాలని కూతురికి ఈవూరు లక్ష్మి నచ్చజెప్పింది. దాంతో ప్రియుడితో కలిసి తల్లిని చంపాలని ప్లాన్ చేసింది. ముఖంపై దిండు పెట్టి, ఊపిరి ఆడకుండా చంపింది.

# దళిత జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షుడిగా కోలా కుమార్ ఏకగ్రీవ ఎన్నిక.

**– నియామక పత్రం అందచేసిన డి జే ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్.**

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్



దళిత జర్నలిస్ట్ ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా కోలాకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. డేవిడ్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సూచనలతో నియామక పత్రం అందచేసిన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ల డి జే ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ తన కథనాలతో అధికారులను కదిలిస్తూ ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న కోలా కుమార్ సమర్ధ వంతంగా నిర్వహిస్తారని బాధ్యతలు అప్పగించడం జరిగింది. . ప్రస్తుతం టి యు డబ్ల్యూ జె–ఐ జే యు యూనియన్ కొత్తగూడెం డివిజన్ ఉపాధ్యక్షులుగా కోలా కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని దళిత జర్నలిస్టులను ఐక్యం చేస్తూ, వారి హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తారని రాష్ట్ర నాయకత్వం ఆకాంక్షించింది. కోలా కుమార్ ఎన్నికపై ఫోరం నాయకులు, సభ్యులు, జర్నలిస్టు మిత్రులు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుక



సెప్టెంబర్ 13 ప్రజాదివాస్

బిసి సంక్షేమ జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు బిసి టీచర్ అసోసియేషన్ మరియు బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది బిసిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి బిసి హక్కుల కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తూ వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం సంక్షేమ హాస్టలను ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడు.బీసీల అభివృద్ధికి,,విద్యార్థుల స్కాలర్షిప్ మరియు రియంబర్స్ మెంట్ కృషి చేసిన మహనీయుడు.అనునిత్యం నిరుద్యోగ,మరియు విద్యార్థుల సమస్యల కోసం పోరాడే మన ప్రజ నాయకుడని ఆయన సేవలు బిసి సమాజము ఎప్పుడు మరవదని ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఈడుగురాల సురేష్ గౌడ్ బిసిటిఎ రాష్ట్ర కార్యదర్శి బి మలేషం జె శ్రీనివాస్ బిసినాయకులు మెరుగు అంజాగౌడ్ కె పరశురాములు రామ చంద్రం ఎ లక్ష్మణ్ శంకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# గణేష్ ఆగమన కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్



వేములవాడ పట్టణంలో విఘ్నేశ్వర యూత్ క్లబ్ (దీ+=) ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఆగమన కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు మరియు యువతకు శు భాకాంక్షలు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, భక్తులు, ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

గణపతి బప్పా మోరియా!

# లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించిందని, దీని ద్వారా అనేక కేసులు పరిష్కారమయ్యాయని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు రూ.2,79,030/- పైగా రిఫండ్ మొత్తాన్ని అందజేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా రాజీకి అవకాశం ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టగా, జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న 228 కేసులు, 56 పెట్టి



కేసులు, 823 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు, 11456 ట్రాఫిక్ చలాన్ కేసులు, 75 సైబర్ క్రైమ్ కేసులు విజయవంతంగా పరిష్కరించబడ్డాయని తెలిపారు.అదేవిధంగా సైబర్ నేరాల బాధితులకు సంబంధించిన వివిధ బ్యాంకు ఖాతాల్లో నిలుపుదల చేసిన రూ.2,79,030/- మొత్తాన్ని బాధితులకు తిరిగి అందజేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు.”రాజీ మార్గమే రాజమార్గం” అనే భావనతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కేసుల పరిష్కారానికి కృషి చేసిన కోర్టు మానిటరింగ్ ఎస్ఐ శ్రావణ్ యాదవ్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుళ్లు, వివిధ పోలీస్ స్టేషన్ల కోర్టు కానిస్టేబుళ్లు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.లోక్ అదాలత్ విజయవంతం కావడంలో సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్రతినిధులకు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

# హిందీ భాషా దినోత్సవం సెప్టెంబర్ 14 ఎందుకు జరుపుకోవాలి

**– హిందీ – ఒక భాష కాదు, భారతీయత యొక్క భావోద్వేగం**
**– ప్రముఖ విద్యా నిపుణులు ఎజాజ్ అహ్మద్ గారి విశ్లేషణ**

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్

సెప్టెంబర్ 14 – చరిత్రలో ఒక సువర్ణ అక్షరం:1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగ సభ హిందీకి అధికార భాష హోదా ఇచ్చిన రోజు. అది కేవలం ఒక భాషకు ఇచ్చిన గుర్తింపు కాదు, కోట్లాది మంది సామాన్యుల గొంతుకు ఇచ్చిన గౌరవం. ఆ రోజును మనం హిందీ దివస్ గా జరుపుకుంటున్నాం.ప్రశ్న: ఈ రోజుల్లో ఇంగ్లీష్ ఉండగా హిందీ ఎందుకు నేర్చుకోవాలి ఎజాజ్ అహ్మద్ గారి సమాధానం:ఈ ప్రశ్న చాలా మంది తల్లిదండ్రులలో ఉంది. నా సమాధానం ఇది -ఇంగ్లీష్ మనకు ప్రపంచంతో మాట్లాడటానికి అవసరం, కానీ హిందీ మన దేశంతో మాట్లాడటానికి అవసరం. ఇంగ్లీష్ రాకపోతే ఉద్యోగం రాకపోవచ్చు, కానీ హిందీ రాకపోతే దేశం అర్థం కాదు.హిందీ నేర్చుకోవడం వల్ల ఒక విద్యార్థి జీవితంలో కలిగే 5 శాశ్వత లాభాలు: 1. ఉద్యోగాల తలుపులు తెరుస్తుంది: ఖురాజ, ౹ాజ, రైల్వే, బ్యాంకింగ్, ఆర్మీ, నేవీ వంటి 90% కేంద్ర ప్రభుత్వ పరీక్షలలో హిందీ ఒక సబ్జెక్టు. హిందీ తెలియక చాలా మంది తెలంగాణ బిడ్డలు ఉద్యోగాలు కోల్పోతున్నారు.2. వ్యక్తిత్వ వికాసం: హిందీ సాహిత్యంలో ప్రేమ్‌చంద్, హరివంశ్ రాయ్ బచ్చన్ వంటి గొప్ప రచయితలు ఉన్నారు. వారి రచనలు చదివితే జీవితం పట్ల ఒక కొత్త దృక్పథం వస్తుంది.3. దేశభక్తి – సమగ్రత: కాశ్మీర్ లో ఒక జవాన్ తో, కన్యాకుమారిలో ఒక రైతుతో మనం మాట్లాడాలంటే కావాల్సింది హిందీనే. ఇది దేశాన్ని ఒకే తాటిపైకి తెస్తుంది.4. వ్యాపార భాష: భారతదేశంలో ఏ రాష్ట్రానికి వెళ్లి వ్యాపారం చేసినా, హిందీ వస్తే చాలు. అది మనకు కోట్లాది మంది కస్టమర్లను ఇస్తుంది.5. సినిమా మరియు టెక్నాలజీ: నేడు ఓ టి టి యూట్యూబ్, గూగుల్ అంతా హిందీలో అందుబాటులో ఉంది.హిందీని ‘దేశ్ కీ ధడ్కన్’ అని ఎందుకు అనాలి హిందీని కొందరు ఉత్తర భారత భాష అంటారు, అది తప్పు. హిందీ అనేది దేశంలోని ప్రతి రాష్ట్రంలో మాట్లాడే ప్రజల భాష. తెలుగు, తమిళం, మలయాళం మన మాతృభాషలు అయితే, హిందీ మనందరి



‘సంప్రదింపు భాష’ (లింక్ లాంగ్వేజ్ ). అందుకే గాంధీజీ “జాతీయ ఉద్యమానికి హిందీయే సరైన భాష” అన్నారు.చివరగా విద్యార్థులకు నా సందేశం:”విద్యార్థులు , మీ అమ్మ భాష తెలుగును ఎప్పటికీ మరువకండి. అది మీకు జన్మనిచ్చింది. కానీ దేశం మీకు భవిష్యత్తునిస్తుంది. ఆ భవిష్యత్తుతో మాట్లాడాలంటే హిందీ నేర్చుకోండి. రోజుకు 10 హిందీ పదాలు నేర్చుకోండి, మీ జీవితం మారిపోతుంది.”– ఎజాజ్ అహ్మద్ ప్రముఖ విద్యావేత్త, కెరీర్ గైడెన్స్ నిపుణులు

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

**– కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు**

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్

సిరిసిల్లలో 39 వార్డులకు సంబంధించి పార్టీ వార్డు అధ్యక్షులు సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ ఎశ్రీఖ,ం అందరు కలిసికట్టుగా మన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీకి వార్డు అధ్యక్షులు బూతు లెవెల్ ఏజెంట్లే కీలకమని అన్నారు జిల్లా పార్టీ కాంగ్రెస్ కార్యాలయంలో వార్డ్ అధ్యక్షులు పట్టణ కార్యవర్గం ఎశ్రీఖ,ం తో సమావేశం ఏర్పాటు చేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలన్న రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ గెలవాలన్న పార్టీ బలోపేతం పార్టీ బలోపేతం కావాలన్న బూతు స్థాయి నుండే కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు మ్యాక్ అసెంబ్లీ అని పెట్టి చిల్లరగా మాట్లాడుతున్నారని ప్రజలు ఛీ కొడుతున్న వారికి బుద్ధి రావట్లేదని. కేంద్రంలో




దళితులు నాయకుడు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే మీటింగ్ పెట్టిన చోట బి జె పి ఆర్ ఎస్ ఎస్ గుండాలు అక్కడ పసుపు నీళ్లతో శుద్ధి చేస్తే తెలంగాణలో కాంగ్రెస్ దళిత నాయకులు కెసిఆర్ ఫామ్ హౌస్ దగ్గర నిరసన తెలియజేస్తే ఇక్కడేమో ఎతీం ఎమ్మెల్యేలు నాయకులు దళితులను అవమానపరుస్తున్నారని, దళితులందరికీ విజ్ఞప్తి ఎతీం కు బిజెపికి దళితులను అవమానపరిచినందుకు బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా తెలిపారు ప్రస్తుతం జరుగుతున్న ంఱతీ ఓటర్ల జాబితా సవరణ అనేది రాబోయే ఎన్నికల్లో భవిష్యత్తును నిర్ణయించే ఓట్లే కీలకమని అక్టోబర్ 7,2026 వరకే గడువు ఉంది అని ఈ తక్కువ సమయంలో మీరందరూ కూడా నోటీసులు అందుకున్న ఓటర్ను ఆ ఫామ్ లో నింపి ఇచ్చారా లేదా అని తెలుసుకోవాలని మన సిరిసిల్ల పట్టణంలో 39 వార్డులు ఉన్నాయి ప్రతి వార్డు అధ్యక్షుడికి ఇది ఒక బాధ్యతగా తీసుకొని మీ వార్డులో ఉన్న ప్రతి పోలింగ్ బూతుపై మీకు పూర్తి పట్టు ఉండాలి సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీని రెట్టింపుగా బలోపేతం చేసే బాధ్యత మనపై ఉందని మీరందరూ కలిసికట్టుగా బలోపేతం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు ప్రధాన కార్యదర్శులు నీలి రవీందర్ నేదురు లక్ష్మణ్ వెంగళ అశోక్ ఉపాధ్యక్షులు శ్రీరాముల వెంకటేశం కార్యదర్శి బైరగోని రమేష్ కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం నాయకులు వెంగళ లక్ష్మీ నరసయ్య కంసాల మల్లేశం మల్యాల నాగరాజ్ వార్డు అధ్యక్షులు ఆడపు ప్రసాద్ కొమ్ము త్యాగరాజు పట్టణ కాంగ్రెస్ కమిటీ సభ్యులు వార్డు అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు

15

# అనంతుల రాజును పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

సెప్టెంబర్ 13 ప్రజాదివాస్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం కమ్మరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతుల రాజు ప్రమాదవశాత్తు పక్షవాతానికి గురైన విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా రాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయనకు మనోధైర్యం కల్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

